వైద్యులకు సన్మానం

వైద్యులను సన్మానిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

ఖలీల్‌వాడి, జూలై 2: జిల్లా కేంద్రంలోని ఓ హోటల్లో ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాయ్ చిత్రపటానికి ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్యులు మోతీలాల్, చంద్రకళ, వెంకటరమణారెడ్డి, బీవీ.నాగమోహన్, సుజాతను శాలువాతో సత్కరించారు. వైద్యులు దామోదర్‌రావు,. కొట్టూర్ శ్రీశైలం, రాజేంద్రప్రసాద్, విశాల్, జలగం తిరుపతిరావు, రషీద్ అలీ, దీపక్ రాథోడ్, వినయ్‌కుమార్, హరీశ్ స్వామి, రాంచందర్, శ్రీనివాస్, శ్రీహరి, రామ్మోహన్‌రావు, వినోద్‌కుమార్‌గుప్తా, డీఎల్ఎన్ స్వామి, సత్యనారాయణ, జీవన్‌రావు, కవితా రెడ్డి, సుభాష్, నర్సింగ్, రాజేశ్ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో రక్తపరీక్షలు

డిచ్‌పల్లి, జూలై 2 : మండలంలోని సుద్దపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సికిల్ సెల్ ఎనీమియా రక్త పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణాధికారి, స్థానిక వైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ హాస్టల్ పరిసరాలను పరిశీలించి ఆహార పదార్థాలను వండే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టీబీ కో-ఆర్డినేటర్ రవి, ల్యాబ్ టెక్నీషియన్ స్వామి, ఫార్మసీ సూపర్‌వైజర్ నారాయణ, ఆనంద్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉదయ, స్టాఫ్ నర్సు సరిత, ఆరోగ్య కార్యకర్త గంగుబాయి, ఆశ కార్యకర్తలు సంధ్య, నిర్మల పాల్గొన్నారు.

చందూర్ పాఠశాల తనిఖీ

చందూర్, జూన్ 2 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను డీఈవో దుర్గా ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు.

జిల్లా కేంద్రంలోని శ్రీ రామ్‌నగర్‌కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు నగర మేయర్ దండు నీతూకిరణ్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన మేయర్ మంగళవారం కాలనీలో పర్యటించారు. సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

-కంఠేశ్వర్, జూలై 2

సమయానికి బస్సులు నడపాలి

ఎడపల్లిలో బస్సు కోసం నిరీక్షిస్తున్న విద్యార్థులు

ఎడపల్లి, జూలై 2: ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాలకు చెందన వందల మంది విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారు. విద్యార్థులు గ్రామాల నుంచి రోజూ ఆర్టీసీ బస్సులో పాఠశాలకు వస్తున్నారు. సమయానికి బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఒడ్డపల్లి, కుర్పాపల్లి గ్రామాల విద్యార్థుల తల్లి దండ్రులు పలుమార్లు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విన్నవించారు. రెండేండ్ల క్రితం ఒడ్డపల్లి, కుర్పాపల్లి రూట్‌లో రెండు బస్సుల నడిచేవని, ఇప్పుడు ఒకే బస్సును నడుపుతున్నారని ఒడ్డపల్లి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి బస్సులు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు.

మోడల్ స్కూల్‌లో చట్టాలపై అవగాహన

రుద్రూర్, జూలై 2: మండలంలోని అంబం గ్రామ శివారులో ఉన్న మోడల్ స్కూల్‌లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత న్యాయసహిత చట్టాలపై మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సహిత చట్టాలు, సమాజంలో బాలికల విద్యా ప్రాధాన్యత, బాల్యవివాహాలు, సుకన్య సమృద్ధి యోజన, బాలికల విద్య, బేటీ బచావో, బేటీ పడావో తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల అనుమానాలను నివృతి చేశారు. కార్యక్రమంలో జనరల్ అవార్నెస్ స్పెషలిస్టు కవిత, అధికారులు భానుప్రియ, పుష్ప, స్వప్న, ప్రిన్సిపాల్ నరేందర్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేశాం

స్థానిక ప్రజాప్రతినిధులు

ధర్పల్లిలో ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు

సిరికొండలో ..

మోపాల్‌లో..

ధర్పల్లి, జూలై 2 : బీఆర్ఎస్ ప్రభుత్వం, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసినట్లు ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి అన్నారు. ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మున్ముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. అభివృద్ధికి సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎంపీపీ దంపతులు, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రాజేష్, ఏఈలు మండల అధికారులు, ఏపీవో వినోద, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ, జూలై 2: ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండడంతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మలావత్ సంగీతా రాజేందర్ మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

ఖలీల్‌వాడి(మోపాల్), జూలై 2 : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింగం, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదు?

భీమ్‌గల్,జూలై 2: మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆర్మూర్ మహేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరై ఆయాశాఖల ప్రగతి నివేదికలను సభలో వెల్లడించారు. రెవెన్యూ శాఖ తరుపున డిప్యూటీ తహసీల్దార్ మధు హాజరయ్యారు. కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతన్నా రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఎంపీపీ మహేశ్ ప్రశ్నించారు. వివరణ ఇవ్వాలని కోరడంతో డిప్యూటీ తహసీల్దార్ తనకు ఏమీ తెలియదని చెప్పడంతో సభ్యులు ఆశ్చర్యపోయారు. సమావేశం ముగిసిన అనంతరం ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పాలక వర్గాన్ని సన్మానించారు. జట్పీటీసీ రవి, జడ్పీ కోఆప్షన మెంబర్ మొయిజ్, వైస్ ఎంపీపీ చింతకింది బావాయి, ఎంపీవో మోహన్, పీఆర్ డీఈ రాజేశ్వర్, ఏపీఎం నర్సయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

బోధన్ రూరల్, జూన్2: బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రీరాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఆయా శాఖల వారీగా చర్చించారు. సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని బోధన్ వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి అధికారులను కోరారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన ఎంపీపీ భర్త బుద్దె రాజేశ్వర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాలకవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, బోధన్ జడ్పీటీసీ గిర్దవర్ లక్ష్మీ గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మధుకర్, తహసీల్దార్ గంగాధర్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

నందిపేట్, జూలై 2: ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్ల పదవీ కాలంలో తనకు సహకరించిన సభ్యులు, అధికారుల పనితీరును చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు యమున, మండల కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో పాలక వర్గాన్ని సన్మానిస్తున్న మండల అధికారులు

బోధన్ ఎంపీడీవో కార్యాలయంలో పాలక వర్గాన్ని సన్మానిస్తున్న మండల అధికారులు

నందిపేట్‌లో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు

ప్రతి ఎకరాకూ రైతు భరోసా ఇవ్వాలి

కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

మోర్తాడ్/భీమ్‌గల్/ఏర్గట్ల, జూలై2: పంట సాగుచేసే ప్రతి ఎకరాకూ రైతు భరోసా పథకం వర్తింపజేయాలని మోర్తాడ్, కమ్మర్‌పల్లి సొసైటీ చైర్మన్లు కల్లెం అశోక్, రేగుంట దేవేందర్ అన్నారు. పంటలు వేసుకునే సమయానికి డబ్బులు అందేలా చూడాలని అన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, డ్రిప్పు పరికరాలను అందజేయాలన్నారు. మరికొంత మంది రైతులు మాట్లాడుతూ పదకరాల వరకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో ఏడీఏ మల్లయ్య, ఏవో లావణ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం అందించాలి

రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణకు మహాజనసభను భీమ్‌గల్ మండల కేంద్రంలో సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులతో కలిసి పలు విషయాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. రైతు లకు పెట్టుబడి సాయం ఇప్పటికీ రాకపోవడం సరికాదంటూ సమావేశానికి హాజరైన పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బాగుండె

కేసీఆర్ సారు సీఎంగా ఉన్నప్పుడు పెట్టుబడి సాయం ఎదురు సూడక ముందే అకౌంట్‌లో పడుతుండే. ఇప్పుడు వానకాలం ప్రారంభై నెల రోజులు గడుస్తున్నా పైసలు రాలేదు. ఎవుసం చేయడానికి డబ్బులు లేక మిత్తిలకు తెచ్చుకున్నం. ఈ సారి వానలు సరిగా కురవడం లేదు. తెచ్చిన మిత్తిపై సలు ఎల్లుతయో లేదో భయంగా ఉంది.

-అల్లెపు రాజు, మహిళా రైతు

పదెకరాల వరకే రైతు భరోసా ఇవ్వాలి

ఏర్గట్ల మండల కేంద్రంతోపాటు, తాళ్ల రాంపూర్ సొసైటీల్లో అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాజన సభలు నిర్వహించారు. రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. పదెకరాలు లోపు వారికే పెట్టుబడి సాయం అందించాలని రైతులు అన్నారు. కార్యక్రమల్లో పాలకవర్గ సభ్యులు,రైతులు, సీఈవో పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

రెంజల్, జూలై 2: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ ఆరోగ్యశాఖ డివిజన్ సబ్ యునిట్ అధికారి వెంకటేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యుశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్ ప్రమోదితా, హెచ్‌ఈవోలు శ్రావణ్‌కుమార్, రవీందర్, సూపర్‌వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కందాళై రాఘవాచార్యులకు కవిదిగ్గజం అవార్డు

సుభాష్‌నగర్, జూలై 2: నాలుగు దశాబ్దాలుగా ఇందూరు సాహితీ రంగానికి విశేష సేవలు అందించిన ప్రముఖ కవి కందాళై రాఘవాచార్యులను తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య మంగళవారం కవిదిగ్గజం అవార్డును అందజేసి శాలువాతో సత్కరించింది. ఈ సందర్భంగా వ్యాఖ్యాత వీపీ చందన్‌రావు మాట్లాడుతూ ఇందూరు సాహితీ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన కందాళై వందలాది కవితలు, రచనలు చేశారని కొనియాడారు. ఇందూరు సాహితీలోకానికి పెద్దదిక్కుగా కందాళై రాఘవాచారి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనను పద్యకవి తల్లావజ్జల మహేశ్‌బాబు, తెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్, కవి కాసర్ల నరేశ్‌రావు, గంట్యాల ప్రసాద్, రాజుకుమార్ సుబేదార్, చింతల శ్రీనివాస్‌గుప్తా, కందకుర్తి ఆనంద్ తదితరులు అభినందించారు.

అనుమతి లేని కళాశాలల పేర్లను బహిర్గతం చేయాలి

పీడీఎస్‌యూ నాయకుల డిమాండ్

ఖలీల్‌వాడి, జూలై 2: జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల దోపిడీని అరికట్టాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేశ్, ఉపాధ్యక్షులు అశుర్, అనిల్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నా జిల్లా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఫీజులను డిస్‌ప్లే చేయాలన్నారు. అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి చందు, కోశాధికారి నిఖిల్, నాయకులు మహిపాల్, మమత ఉన్నారు.

పాఠశాల, కళాశాలలో 'స్పాట్ అడ్మిషన్'

డిచ్‌పల్లి, జూలై 2 : జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 4న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు టీసీ, బోనాఫైడ్, ఆధార్ కార్డుతో పాఠశాలలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. ఆర్మూర్, ఇతర ప్రాంతాల నుంచి జక్రాన్‌పల్లికి అప్ అండ్ డౌన్ చేసే సౌకర్యం ఉన్న వారు కూడా ఇంటర్ (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ)లో అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. ఆర్మూర్, నిజామాబాద్ నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నదని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

ఆర్మూర్‌టౌన్, జులై2: పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో తుకారాం నిర్వహించారు. డెంగీ, మలేరియా, ఫైలేరియా, నులిపురుగుల నివారణ, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సీజన్‌లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, మున్సిపల్, వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో తుకారాం అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు, ప్రభుత్వ వైద్యులతో మంగళవారం మావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సిరికొండలో..

సిరికొండ, జూలై 2: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై మండల వైద్యాధికారి అరవింద్ అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భోజనం చేసేముందు చేతులు శుభ్రపరుచుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

విద్యార్థిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

బోధన్, జూలై 2: పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీ) తృతీయ సంవత్సరం విద్యార్థి కులకర్ణి వేణుగోపాల్ తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో 67వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి వేణుగోపాల్‌ను ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ దుష్యంత్ కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ మచ్చర్ల గంగాధర్, హరికృష్ణ, అధ్యాపకులు నాగరాజు, అంజద్ ఉన్నారు.

ముప్కాల్ మండల కేంద్రానికి చెందన మాజీ జడ్పీటీసీ సభ్యుడు జోగు నర్సయ్య, మాజీ సర్పంచ్ పృథ్వీ వల్లభ్ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను సోమవారం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కలిశారు. తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్‌ను కలువడం సంతోషంగా ఉందని అన్నారు. వారి వెంట మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు. -ముప్కాల్, జూలై 2

ఆర్ఎంపీ, పీఎంపీ రాష్ట్ర ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పీఎంపీ, ఆర్ఎంపీ సమస్యలను మంత్రికి వివరించగా..సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో విజ్ఞానదర్శిని రమేశ్, శంకర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పూల్గం మోహన్, బాల బ్రహ్మాచారి, వెంకట్‌రెడ్డి, హుస్సేన్ ఉన్నారు. - ఖలీల్‌వాడి, జూలై 2

సంక్షిప్తంగా..

● **10న డిచ్‌పల్లిలో జగన్నాథ రథయాత్ర:** డిచ్‌పల్లి, జూలై 2 : ఇస్కాన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 10న డిచ్‌పల్లిలోని శ్రీ కాశీవిశ్వనాథాలయం వద్ద శ్రీజగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సిద్ద బలరాం దాస్ తెలిపారు. మంగళవారం ఆయన డిచ్‌పల్లిలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు రథయాత్ర ప్రారంభమై డిచ్‌పల్లి ప్రధాన రహదారి మీదుగా కొనసాగుతుందని తెలిపారు.

● **నేడు 'రైతు భరోసా'పై ప్రత్యేక సమావేశం:** కోటగిరి, జూలై 2: కోటగిరి, పొతంగల్ సహకార సంఘాల్లో రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవోలు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

● **బస్సు ట్రిప్పుల సంఖ్య పెంచాలి:** కోటగిరి, జూలై 2: కోటగిరి మండలం బస్వాపూర్, కొత్తపల్లి, సుద్దులం, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సులు నడుపుతున్నారని, దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి, బస్వాపూర్ రూట్‌లో మధ్యాహ్నం కూడా బస్సు నడపాలని కోరుతున్నారు.

● **ధ్రువపత్రాల పరిశీలన పూర్తి:** డిచ్‌పల్లి, జూలై 2 : దోస్త్ ఆన్‌లైన్ డిగ్రీ ప్రవేశానికి (2024-25) రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి విద్యార్థులకు టీయూ పరిధిలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 12 మంది విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించినట్లు దోస్త్ కో-ఆర్డినేటర్ ఆచార్య సంపత్‌కుమార్ పేర్కొన్నారు.

● **టీయూలో రంగోలి పోటీ :** డిచ్‌పల్లి, జూలై 2 : టీయూ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఎంబీఏ విద్యార్థులకు మంగళవారం రంగోలి పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఆంజనేయులు హాజరుకాగా న్యాయ నిర్ణేతలుగా ఆచార్య కైసర్, శ్వేత వ్యవహరించారు. మొదటి బహుమతి అంకిత, రెండో బహుమతి తేజకుమారి, మూడో బహుమతి శ్రావణి, నాల్గో బహుమతి లక్ష్మి అందుకున్నారు. కార్యక్రమాన్ని ఈవెంట్ మేనేజర్లు లక్ష్మి, సుహాసిని, పావని నిర్వహించారు.

● **ప్రమోషన్లలో అక్రమాలపై విచారణ చేపట్టాలి :** ఖలీల్‌వాడి, జూలై 2: జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతుల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని డీటీఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ కమిషనర్ దేవసేనను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ తెలిపారు.

● **దాశరథి జయంతిని ఘనంగా నిర్వహించాలి:** సుభాష్‌నగర్, జూలై 2: దాశరథి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని సన్నాహక కమిటీ సమన్వయ కర్త సిర్పలింగం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జయంతి వేడుకలపై పలు సాహిత్య రంగాల సంస్థలతో చర్చలు నిర్వహించారు. ఈ నెల 22న దాశరథి జయంతిని విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు కలిసి విజయవంతం చేయాలని కోరారు.

● **ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక :** ఖలీల్‌వాడి, జూలై 2 : వీవీనగర్ కాలనీలోని శ్రీ శివ సాయిబాబా ఆలయ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బంగారు గంగారాం, రఘువీర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విశ్వజిత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కోటేశ్వర్‌రావు, కోశాధికారిగా శ్యాంసుందర్, సలహాదారులుగా ఆంజనేయులు, భూపాల్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్ ఎన్నికయ్యారు.

● **ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి-** ఆర్మూర్‌టౌన్, జూలై2: పట్టణంలోని నాగలింగేశ్వర ఆలయం ఆవరణలో బీజేపీ నాయకులు మంగళవారం మొక్కలను నాటారు. జిల్లా నాయకుడు జెస్సు అనిల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఇచ్చిన పిలుపులో భాగంగా మొక్కలు మొక్కలు నాటామని అన్నారు. అర్చకులు కత్రాజి లక్ష్మీనారాయణ, బాలాజీ, బెజవాడ రాజయ్య, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

● **చెక్కుల పంపిణీ-** ఏర్గట్ల/ముప్కాల్, జూలై 2 : ఏర్గట్ల తహసీల్ కార్యాలయం వద్ద పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్ తహసీల్దార్ యూసుఫ్‌తో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ముప్కాల్ తహసీల్ కార్యాలయంలో 28 మందికి కల్యాణ లక్ష్మి, ఇద్దరికి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎంపీపీ సామ పద్మా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నాయకుడు పద్మ, కోఆప్షన్ సభ్యులు మునీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● **బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం -** ఏర్గట్ల, జూలై 2: తాళ్ల రాంపూర్ వడ్డెర కాలనీకి చెందిన బోదాసు గంగాధర్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతి చ